రైతుల బాధలు తీరాలంటే కాంగ్రెస్ రావాలి

- మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్ సాగర్ రావు

నవతెలంగాణ-హాజీపూర్

రైతుల బాధలు తీరాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్ సాగర్ రావు అన్నారు. ఆదివారం మండలంలోని పడ్తనపల్లి గ్రామంలో హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమంలో భాగంగా గడగడపకు కాంగ్రెస్ గురించి ప్రచారం చేశారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రజల బాధలు తెలుసుకుంటూ భరోసా కల్పించారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే బీఆర్ఎస్ రైతులను నట్టేట ముంచుతుందన్నారు. పంటకు కావాల్సిన కరెంట్ రాదు, పండిన పంట కొనుగోలు జరగదు, కొనుగోలు చేస్తే డబ్బులు రావు ఇది బీఆర్ఎస్ రైతులకు చేస్తున్న సేవలు అని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తోట రవి, అంకం కృష్ణమూర్తి, అశోక్ గౌడ్ పాల్గొన్నారు.

www.navatelangana.com
నవతెలంగాణ
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
సోమవారం 13 ఫిబ్రవరి 2023

లైఫ్‌లైన్ ఆస్పత్రిలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని లైఫ్ లైన్ ఆస్పత్రిలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆస్పత్రి ఇన్‌ఛార్జి డాక్టర్ ప్రదీప్ కుమార్ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతంలో తక్కువ ధరలతో వైద్య సేవలు ఏర్పాటు చేశామని తెలిపారు. దీనిలో భాగంగానే ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఇతర ప్రాంతాల నుంచి నిపుణులైన వైద్యులను తీసుకువచ్చి వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. వైద్య శిబిరంలో రేడియాలజీ, సర్జరీ, ఈఎన్‌టీ, గైనకాలజిస్ట్ సమస్యలకు సంబంధించిన 200 మంది రోగులు రాగ వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో గైనకాలజిస్ట్ స్రవంతి పాల్గొన్నారు.

మంచిర్యాల రెంజ్ ప్లాంటినేషన్ మేనేజర్‌గా గోగు సురేష్

నవతెలంగాణ-రామకష్టాపూర్-మంచిర్యాల

తెలంగాణ రాష్ట్ర అటవీ అభివద్ధి సంస్థ (టిఎస్ఎఫ్డిసి), మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్‌గా ఆదివారం గోగు సురేష్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. దూలపల్లి రేంజ్ (హైదరాబాద్) ప్లాంటేషన్ మేనేజర్‌గా పని చేసిన సురేష్ బదిలీపై మంచిర్యాలకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఎస్ఎఫ్‌డీసీ పురోగతి కోసం మెరుగైన రీతిలో ప్లాంటేషన్‌ల నిర్వహణ కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

ముగిసిన కబడ్డీ పోటీలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

మండలంలోని మోతుగూడ గ్రామంలో ఆ గ్రామ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీలు ఆదివారంతో ముగిశాయి. పోటీల్లో అందవెల్లి జట్టు మొదటి స్థానంలో నిలువగా, మోతుగూడ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. ప్రథమ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.10000, ద్వితీయ స్థానం జట్టుకు రూ.5000 అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సువర్ణ వినోద్, ఉపసర్పంచ్ రజిత జానకిరాములు మాట్లాడుతూ గ్రామీణ యువతలో క్రీడాశక్తిని పెంపొందించే ఉద్దేశంతో పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. క్రీడలు శారీరక మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు వినోద్, శ్రీనివాస్, మహేష్, చరణ్, సాయి, రాందాస్, కళ్యాణ్ పాల్గొన్నారు.

భక్తుల అవసరాల మేరకు సౌకర్యాలు కల్పించాలి



నవతెలంగాణ-జైపూర్

వేలాల జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం వసతులు కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ మదుసూధన్ నాయక్ ఆదేశించారు. ఆర్డీఓ వేణు, స్థానిక తహసీల్దార్ మోహన్‌రెడ్డితో కలిసి ఆదివారం వేలాల గ్రామాన్ని సంధర్శించారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వేలాల మల్లన్న దర్శనం కోసం వచ్చే భక్తులకు ఇబ్బంది కలుగకుండా అన్ని శాఖ అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చూడాలని సూచించారు. వేలాల శివారు గుట్టపై వెలిసిన గట్టుమల్లన్నను ఈ సంధర్బంగా దర్శించుకున్నారు. గుట్టపైకి వచ్చే భక్తులు విడిది చేసే ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం శివ్వారం శివారు ఎర్ర చెరువును సంధర్శించారు. చెరువు శిఖం ఆక్రమణకు గురైనట్లు వస్తున్న ఆరోపనలపై చెరువు ఏరియా, శిఖం భూమిని పరిశీలించిన ఆయన శిఖంలో ఎవరైన చొరబడ్డా, పట్టాలు పొందివున్నా వాటిని రద్దు చేయాలని ఆదేశించారు.

ధర్మ జాగరణ ఆధ్వర్యంలో సేవాలాల్ వారోత్సవాలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

మండలంలోని బాబాపూర్ గ్రామంలో ధర్మ జాగరణ ఆధ్వర్యంలో సేవాలాల్ వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. అనంతరం సంస్థ ప్రాంతీయ ఇన్‌ఛార్జి దయానంద్ మాట్లాడుతూ బంజారాలు అభివృద్ధి చెందాలని అన్నారు. సేవలాల్ మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని సూచించారు. కార్యక్రమంలో సభ్యులు ఇప్ప లచ్చయ్య, వేణుగోపాల్, బానోత్ శివ, గోపాల్ నాయక్, బలిరామ్ పాల్గొన్నారు.

కేంద్రప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లాలి

నవతెలంగాణ-ఉట్నూర్



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను పార్టీ కార్యకర్తలు క్షేత్రా స్థాయిలో తీసుకెళ్లాలని ఎంపీ సోయం బాపురావు అన్నారు. ఆదివారం మండలంలోని లక్కారం గ్రామంలో బీజేపీ కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీ పాల్గొని మాట్లాడారు. ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ అన్ని వర్గాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రవేశపెట్టారని తెలిపారు. బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో యాత్రలు చేపట్టడం జరిగుతుందని, రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ పార్టీ గెలుపు దిశగా అడుగులు వేయాలని సూచించారు. కేసీఆర్ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ఓట్ల రాజకీయం కోసం సభలు, సమావేశాలు పెడుతున్నారని అన్నారు. కొట్లాడి సాదించుకున్న రాష్ట్రంలో కేసీఆర్ పాలన ఏంటో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఆదివాసులు సాగు చేసుకునే పోడు భూములకు పట్టాలు ఇవ్వకుండా కాలయాపన చేయడం సరికాదన్నారు. జిల్లాలోని బీజేపీ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలపై వివరించాలని అన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా కార్యదర్శి కొండెరి రమేష్, జిల్లా నాయకులు హరి నాయక్, అశోక్ ఉన్నారు.

డీటీఎఫ్ నుంచి ఇద్దరి తొలగింపు

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) నుంచి ఇద్దరిని తొలగించినట్లు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.శ్రీనివాస్, బీ.వృకోదర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కౌన్సిలర్‌గా వ్యవహరించిన కత్తి సంతోష్, సభ్యుడు దివిటి రంజిత్ సంఘం నియమాలు, ఆశయాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నందున సంఘం, పదువుల నుంచి తొలగించినట్లు వారు పేర్కొన్నారు.

పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-లక్సెట్టిపేట్

పాలకుర్తి నుండి పట్నం వరకు పంచాయతీ కార్మికుల పాదయాత్ర పోస్టర్‌ను సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ ఆదివారం ఆవిష్కరించారు. స్థానిక విశ్రాంతి భవనం ఆవరణలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీన పాలకుర్తి నుంచి 17 రోజులపాటు 300 కిలోమీటర్లు యాత్ర కొనసాగుతుందని తెలిపారు. చివరి రోజైనా ఫిబ్రవరి 28వ తేదీన ఇందిరా పార్క్ వద్దకు చేరుకుంటుందని వివరించారు. రాష్ట్ర యూనియన్ ఆధ్వర్యంలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, జీతాలు పెంచాలని ఈ యాత్ర చేపట్టినట్టు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికుల పట్ల నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. సమయానికి వేతనాలు ఇవ్వకుండా రాష్ట్రంలో అన్ని రకాల కార్మికులకు పెంచినట్లుగా పీఆర్సి వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇన్సూరెన్స్ అందించాలన్నారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేసి, కేటగిరీల వారిగా పనులు చేయించాలన్నారు. జీఓ నెం.60 ప్రకారం పరిశుధ్య కార్మికులకు రూ.15,600 వేతనం చెల్లించాలని, కారోబార్, బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యాలు అమలు చేయాలని డిమాండ్ల సాధన కోసం పెద్ద ఎత్తున పాదయాత్రలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ముగింపు రోజు ఇందిరాపార్క్ వద్ద భారీ బహిరంగ సభ నిర్వహించినా.. ప్రభుత్వం దిగిరాకపోతే కార్మికులు మరో సమ్మె పోరాటానికి సిద్ధమవుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షుడు అవునూరి సాగర్, బేక్కం జగన్ కార్యదర్శి, బేడిగం ఆశయ్య, ఉపాధ్యక్షుడు కలమడుగు పోచయ్య, సహాయ కార్యదర్శి కోడి రాజయ్య, కోశాధికారి రేగుంట రవీందర్, సలహా దారులు, భూమయ్య, దుర్గయ్య పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

- ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవ్‌రావు
- మార్లవాయి గ్రామాన్ని సందర్శించిన కలెక్టర్



నవతెలంగాణ-కెరమెరి

జిల్లా అధికారుల సమన్వయంతో జిల్లాలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవ్ రావు అన్నారు. ఆదివారం జైనూర్ మండలం మార్లవాయి గ్రామాన్ని సందర్శించి హైమన్‌డార్ఫ్, బేటి ఎలిజబెత్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల లక్ష్యాలను పూర్తిస్థాయిలో అమలు పరుస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. పేద ప్రజల కోసం ప్రభుత్వం అందిస్తున్న రెండు పడక గదుల ఇండ్ల పథకంలో భాగంగా అర్హత గల వారిని ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పద్మశ్రీ అవార్డు గ్రహీత కనకరాజుకు మంజూరైన రెండు పడక గదుల ఇంటిని, గ్రామంలోని గుస్సాడీ కేంద్రాన్ని సందర్శించారు. గ్రామ అభివృద్ధిలో సర్పంచ్ సర్మెడ ప్రతిభ వెంకటేశ్వర్లు చేసిన కృషి అభినందనీయమని తెలిపారు. కెరమెరి మండలం జోడేఘాట్ గ్రామాన్ని సందర్శించి భీమ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. గ్రామంలో నెలకొన్న ప్రతి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారం దిశగా కృషి చేస్తానని, ఈ క్రమంలో త్వరలోనే అధికారులతో ఒక సమావేశం ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. త్రాగునీరు ఇతర ఇతర సౌకర్యాల కల్పనపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమాలలో జైనూర్ ఆర్ఐ సుధాకర్, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఉట్నూర్ ఏఈ ఇంధల్, ఉపసర్పంచ్ ధర్మేందర్, సావిత్రి, క్షేత్ర సహాయకులు సుభాష్, పంచాయతీ కార్యదర్శి మనోజ్, కెరమెరి తహసీల్దార్ సాయన్న పాల్గొన్నారు.

ఆదివాసీ, తోటి సేవా సంఘం కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-మంచిర్యాల

ఆదివాసి తోటి సేవా సంఘం నూతన కమిటీ ఆదివారం జిల్లా కేంద్రంలోని చార్వాక హాస్పిటల్ సమావేశం హాలులో ఎన్నుకున్నారు. ఈ కమిటీ ఎన్నికకు ఎన్నికల అధికారులుగా జి.రాజావేణు, ఎం.గోపాల్ వ్యవహారించారు. ఈ ఎన్నికలో 12 గ్రామాల కుల పెద్దలు పాల్గొన్నారు. అధ్యక్షులుగా వల్క చిలుకయ్య, ప్రధాన కార్యదర్శిగా కుర్సెంగ వెంకటేష్. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కుడిమెత తిరుపతి, గౌరవ అధ్యక్షులుగా ఆత్రం రవీందర్, ఉద్యక్షులుగా ఆత్రం వెంకట్ రాజం, షెడమాకి మహేష్, మరసుకోలా సుశీల, కోశాధికారిగా మరసుకోలా లక్ష్మణ్, కార్యదర్శులుగా కుడిమేత ప్రభాకర్, కొడప ప్రభాకర్, ఆత్రం లక్ష్మి నారాయణ, కుడిమెత శ్రీనివాస్, గౌరవ సలహాదారులుగా మరసుకోలా రాజగోపాల్, కుడిమేత రాజేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

గిరిజన కుటుంబాలకు బియ్యం, దుప్పట్లు పంపిణీ



నవతెలంగాణ-పెంచికల్‌పేట్

మండలంలోని నందిగాం గ్రామంలో పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా ఆదివారం కాగజ్‌నగర్ రూరల్ సీఐ నాగరాజు, ఎస్సై విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిరుపేద గిరిజన కుటుంబాలకు 10 కిలోల బియ్యం, ఒక్కొక్క దుప్పటిని 15 కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలకు తావివ్వ వద్దని, కొత్త వ్యక్తులు సంచరిస్తే వెంటనే సమాచారం అందించాలని, యువత క్రీడలలో రాణిస్తూ విద్యలో ముందుండాలని అన్నారు. పోలీసులు ప్రజల కోసం పని చేస్తారని గ్రామస్తులు పోలీసు వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మధునయ్య, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, గ్రామ పెద్ద శివయ్య పాల్గొన్నారు.

కరాటే, కుంగ్‌ఫూ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

మందమర్రి మండలంలోని సీఐఎస్ఎఫ్ బ్యారక్‌లో బీఆర్ఎస్ నాయకులు, కరాటే మాస్టర్ రంగు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం జాతీయ స్థాయి కరాటే, కుంగ్‌ఫూ ఛాంపియన్ షిప్-2023 పోటీలను నిర్వహించారు. సింగరేణి జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు మెడిపెల్లి సంపత్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జె.రవీందర్ ముఖ్య అతిథులుగా హాజరై పోటీలను క్రీడా జ్యోతి వెలిగించి ప్రారంభించారు. పోటీలలో వివిధ రాష్ట్రాలకు చెందిన 800 మంది క్రీడాకారులు, 60 మంది పీఈటీ మాస్టర్లు పాల్గొన్నారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు.

ఎక్కడో పుట్టి..ఇక్కడే చదువుకొని..!

- నాలుగు దశాబ్దాల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు
- సింగరేణి హైస్కూల్‌లో ఆడంబరంగా మహాసమ్మేళనం
- 3500మంది విద్యార్థులు..200మంది ఉపాధ్యాయులు హాజరు



నవతెలంగాణ-నస్పూర్

సింగరేణి హైస్కూల్ సీసీసీ మహా సమ్మేళన వేడుకలు ఆదివారం వైభవంగా జరిగాయి. 1985-86 నుండి 2021-2022 వరకు పాఠశాలలో విద్యను అభ్యసించిన 76 బ్యాచ్‌లకు చెందిన సుమారు 3500 మంది పూర్వ విద్యార్థులు, పాఠశాలలో బోధించిన 200మంది ఉపాధ్యాయులు హాజరై సందడి చేశారు. నాలుగు దశాబ్దాల తర్వాత అందరూ కలవడంతో ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని ఆత్మీయతలను పంచుకున్నారు. ఇక్కడ చదువుకొని దేశ విదేశాల్లో ఉద్యోగాలు, వ్యాపారాల్లో స్థిరపడిన వారంతా చదువుకున్న పాఠశాల గూటికి చేరుకొని మధుర జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. ఆనాటి తీపి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమానికి సింగరేణి కాలరీస్ శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సందేశాన్నిచ్చారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఎంతో ఘనమైనదని ఎన్నో వేల మందికి ఉపాధి కల్పిస్తూ ఈ ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. గోదావరిఖని ప్రాంతంలో రూ.500 కోట్లతో నిర్మించే మెడికల్ కాలేజీకి కూడా సింగరేణి సంస్థ తోడ్పాటు ఇస్తుందని తెలియజేశారు. కార్యక్రమం కన్నుల పండగ జరిగిందని, దేశ విదేశాల్లో స్థిరపడ్డ పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలను గుడిలాగా భావిస్తూ ఇక్కడ సమావేశం కావడం అభినందనీయమని అన్నారు. ఈ మహాసమ్మేళనం సందర్భంగా సింగరేణి పూర్వ విద్యార్థుల చారిటబుల్ ట్రస్టును జీఎం చేతుల మీదుగా ప్రారంభించారు. కొంతమంది పూర్వ విద్యార్థులు శాశ్వత దాతలుగా ఉంటూ ఈ పాఠశాలలో చదువుకొని ఆపదలో ఉన్న సింగరేణి పాఠశాల కుటుంబ సభ్యులను ఆదుకోవడానికి ఈ ట్రస్టు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే సింగరేణి పాఠశాల ఘన చరిత్ర, సాధించిన విజయాలు మహోన్నత ఘట్టాలను ఒక పుస్తక రూపంలో తీసుకొచ్చిన సావనీర్ కూడా ప్రారంభించారు. ఏరియా డిప్యూటీ జీఎం గోవిందరాజులు, కరస్పాండెంట్, శ్రీరాంపూర్ ఏరియా పర్సనల్ మేనేజర్ రాజేశ్వరరావు, పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ రాధాకష్ణమూర్తి, సభాధ్యక్షులుగా పూర్వ విద్యార్థుల పక్షాన వాణిశ్రీ వ్యవహరించారు. కోఆర్డినేటర్లు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి గత ఐదు నెలలుగా అందర్నీ ఒక చోటికి చేర్చడానికి పడిన కష్టాన్ని పూర్వ విద్యార్థులను గురువులను చూసినా

అనంతరం మర్చిపోయామని తెలిపారు.ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి మెమొంటోలను అందజేశారు. అనంతరం అనువాలను, అనుభూతులను, పంచుకుంటూ చిన్ననాటి మధురస్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ మహా సమ్మేళనం వేడుకల్లో సమన్వయకర్తలుగా రాజారెడ్డి, వాణిశ్రీ వ్యవహరించగా పూర్వ విద్యార్థులు డి. సమ్మయ్య గౌడ్, విష్ణువర్ధన్ రావు, శ్యాంసుందర్ రెడ్డి, రవి వర్మ, బండారి శారద, జక్కుల మల్లేష్, గోశిక మనోజ్, బండి రమేష్, డప్పు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు. సింగరేణి హైస్కూల్ ఫౌండేషన్ బ్యాచ్ విద్యార్థులు(1985-86) హరి బాలాజీ, గడ్డం నర్సయ్య, వెంకటేశ్వరరావు, మోహన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రాజన్న, ఎల్లయ్య, ఎం నర్సయ్య, జయలలిత, లక్ష్మి, ప్రదీప్, కవిత హాజరయ్యారు.



అందర్నీ కలవడం ఆనందాన్ని కలిగిస్తుంది.

మనోజ్ కుమార్(1998-99) పూర్వ విద్యార్థి



సింగరేణి పాఠశాల ప్రారంభించినప్పటి నుండి ఇప్పటివరకు దాదాపు 3500 మంది పూర్వ విద్యార్థులు, 200 మంది ఉపాధ్యాయులను ఒకే వేదికపై కలుసుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఇలాంటి మహాసమ్మేళనానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు. సింగరేణి లాగే ఒకే కుటుంబం నినాదాన్ని మరోసారి ఈ సమ్మేళనం ద్వారా పూర్వ విద్యార్థులందరూ నిరూపించారు.

పండగ వాతావరణాన్ని తలపించింది

-రామకృష్ణ శాస్త్రి(1980-2006) తెలుగు టీచర్



నేను సింగరేణి పాఠశాలలో పనిచేసి 2006లో పదవి విరమణ పొందాను. నా స్వస్థలం వెస్ట్ గోదావరి. ఉద్యోగరిత్యా సింగరేణికి వచ్చాను. పూర్వ విద్యార్థులందరినీ ఒకే చోట చూడడం చాలా ఆనందంగా ఉంది. అలాగే నా తోటి ఉపాధ్యాయులు అందరినీ కలవడం ఒక మధురానుభూతి. ఈ మహాసమ్మేళనాన్ని చూస్తే ఒక పండుగ వాతావరణం తలపించింది. నా దగ్గర విద్యాబుద్ధులు నేర్చుకున్న విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించడం, దేశ విదేశాల్లో ఉన్నత స్థాయిలో ఉండడం నాకు గర్వంగా ఉంది. ఇది జీవితంలో మర్చిపోలేని జ్ఞాపకంగా మిగిలిపోతుంది.

క్రీడలతోనే మానసికోల్లాసం

నవతెలంగాణ-నార్నూర్

క్రీడతోనే మానసికోల్లాసం కలుగుతుందని పీఏసీఎస్ ఇన్‌ఛార్జి చైర్మెన్ సురేష్ ఆడే అన్నారు. ఆదివారం మండలంలోని రాజులగూడ గ్రామంలో రాథోడ్ ఉమేష్ స్మారక క్రికెట్ టోర్నమెంట్‌ను స్థానిక



సర్పంచ్ రాథోడ్ సావిందర్‌తో కలిసి ప్రారంభించారు. క్రీడాతో మానసికోల్లాసంతో పాటు స్నేహ భావం పెరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అబేదాఖానం, పెద్దలు దిగాంబర్ రాథోడ్, రెడ్డి నాయక్, విష్ణు రాథోడ్, జైవంత్‌రావు, గణేష్ రాథోడ్, విజేష్, సందీప్ రాథోడ్, కరీంఖాన్, కైలాష్, అమరేందర్, గణేష్, రాహుల్ పాల్గొన్నారు.

వివాహ వేడుకకు హాజరైన బీఆర్ఎస్ మండలాధ్యక్షులు

నవతెలంగాణ-లక్ష్మణచాంద

మండలంలోని పొట్టపెల్లి (కె) గ్రామ సర్పంచ్ ఉల్వాజీ హైమావతి రాజు కూతురి వివాహ వేడుకకు ఆదివారం మండల బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి అల్లోల సురేందర్‌రెడ్డి హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అడ్వాల పద్మ రమేష్, జెడ్పీటీసీ ఓస రాజేశ్వర్, కోరిపెల్లి కృష్ణారెడ్డి, శాతం గంగారాం, ఓస ప్రసాద్, లింగారెడ్డి, నరేష్ రెడ్డి, ఈటెల శ్రీనివాస్, బుర్రి భూమేష్, బూసి ముత్యం, పడిగెల సురేష్, కల్లెడ భూమన్న పాల్గొన్నారు.



క్రికెట్, వాలీబాల్ కిట్లను పంపిణీ చేసిన మాజీ ఎంపీపీ



నవతెలంగాణ-అదిలాబాద్ రూరల్

అదిలాబాద్ మండలంలోని తంతోలి గ్రామంలో ఆదివారం మాజీ ఎంపీపీ సెవ్వ లక్ష్మి జగదీష్ యాదవ్ ఆధ్వర్యంలో తంతోలి గ్రామ యువకులకు నవ దుర్గ యూత్‌కి క్రికెట్, వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. యూత్ అన్ని రంగాలలో పట్టు సాధించాలన్నారు. నవదుర్గ యూత్ వారికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తంతోలి గ్రామ నాయకులు మల్లేష్. కుమ్ర రాజు. గ్రామస్తులు పాల్గొన్నారు.

పత్తి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

రైతులు పండించిన పత్తి పంటకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని ఏఐసీసీ రీసెర్చ్ రాష్ట్ర కోఆర్డినేటర్ వినోద్ నాయక్, కాంగ్రెస్ సీఎల్పీ నేత భట్టి విక్రమార్కకు హైదరాబాద్‌లో ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఆదిలాబాద్ జిల్లాలో రైతులు పండించిన పత్తి పంటకు క్వింటాల్‌కు రూ.12వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వ్యాపారస్తులంతా సిండికేట్‌గా మారి తక్కువ ధరకు పత్తి ను కొనుగోలు చేస్తున్నారని ఆయన దృష్టికి తెసుకువచ్చారు. ఈ విషయంపై ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అసెంబ్లీలో రైతుల పక్షాన తనవంతు గొంతును వినిపిస్తానని ఆయన పేర్కొన్నారు.

గణితం, సైన్స్‌పై విద్యార్థులకు ఒలంపియాడ్ నిర్వహణ



నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

సర్దార్ ధర్మేంద్ర సింగ్ జయంతిని పురస్కరించుకొని ఆదివారం కాల్సా ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు గణితం, సైన్స్‌పై ఒలంపియాడ్ నిర్వహించారు. ఈ ఒలంపియాడ్‌కి జిల్లాలోని 28 పాఠశాలల నుండి 323 మంది విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయాలనే ఆలోచన సర్దార్ ధర్మేంద్ర సింగ్‌దని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం తమ బాధ్యతని ఒలంపియాడ్ పర్యవేక్షకులు, ఉపాధ్యాయులు సత్యనారాయణరెడ్డి, జీవన్ రెడ్డి, పసుల ప్రతాప్, సట్ల అరుణ్ పేర్కొన్నారు. తమ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఒలంపియాడి జిల్లాలో తొలిసారి నిర్వహించడం జరిగిందని, దీనికి జిల్లా నలుమూలల నుండి విద్యార్థులు పెద్ద ఎత్తున తరలిరావడం ఎంతో సంతృప్తిని ఇచ్చిందని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్దార్ ధర్మేంద్ర సింగ్ కుటుంబ సభ్యులు సోహన్ సింగ్, పూర్వ విద్యార్థులు ప్రశాంత్, గంగాసాగర్, శ్రీనివాస్‌గౌడ్, రవి, శివరాజ్, నాగజ్యోతి, రవళి, మనీషా, శిరీష, శీతల్, హరిత, ప్రియాంక, ప్రత్యూష, చారి పాల్గొన్నారు.

పర్ధాన్ సమాజ్ జైనథ్ మండల నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



నవతెలంగాణ-జైనథ్

పర్ధాన్ సమాజ్ జైనథ్ మండల నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైనవారిలో గౌరవాధ్యక్షునిగా సిడాం రాకేష్, అధ్యక్షునిగా గంగాప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా కిన్నాక సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా గేడాం విఠల్, గేడాం విష్ణు, సహాయ కార్యదర్శులుగా గేడాం జగన్నాథ్, అభిమాన్, ప్రచార కార్యదర్శిగా పంద్రే సునీల్, సాంస్కృతి కార్యదర్శిగా గేడాం శ్రీనివాస్, కోశాధికారిగా అశోక్, సలహాదారులు సోయం గణేష్, మడావి గణేష్, కార్యవర్గ సభ్యులుగా పెందూర్ దిలీప్, సిడాం ఇస్తారి, గేడాం శ్రీనివాస్, మడావి ధర్మ వెట్టి భరత్, దుర్వ ప్రభాకర్, రాజ్‌కుమార్, తులసిరాం, ఆత్రం దేవిదాస్ ఉన్నారు.

పోచమ్మ ఆలయంలో భక్తు రద్దీ

నవతెలంగాణ-సారంగాపూర్

మండలంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ మహా అడెల్లి పోచమ్మ ఆలయం ఆదివారం భక్తులతో కిక్కిరిసిపోయింది. అమ్మవారిని దర్శించుకున్న భక్తులు ఉదయం నుండే బారులు తీరారు. జిల్లా నుండే కాకుండా అదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మహారాష్ట్రలోని నాందేడ్, నాగ్‌పూర్ జిల్లాల నుంచి ప్రత్యేక వాహనాల్లో వచ్చి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. సమీప చెట్లకింద వంటలు చేసుకుని బోజనాలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందీ కలగకుండా ఆలయ చైర్మెన్ అయిటి చందు, ఇన్‌ఛార్జి ఈఓ రవి కిషన్ గౌడ్ అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయ పరిసరాల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా ఎస్సై కృష్ణా సాగర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

ఆవుకు అంతక్రియలు

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

గోమాత సేవ పౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం బాలాజీ నగర్ కాలనీలో ఆవు అంత్యక్రియలు నిర్వహించారు. స్థానికులు ఠాకూర్ సింగ్, సంతోష్ గోమాత సేవా ఫౌండేషన్‌కు సమాచారం అందించారు. గోమాత సేవ ఫౌండేషన్ సభ్యులు ఆవుకు అంత్యక్రియలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సురేష్, జగన్, సంతోష్, రాకేష్, హేమన్న రాజశేఖర్, రాజారెడ్డి, ఠాకూర్ సింగ్, సంతోష్ పాల్గొన్నారు.

పోరాటాల ఫలితంగానే వేతనాల పెంపు

నవతెలంగాణ-నిర్మల్

పోరాటాల ఫలితంగానే మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు పెంచడం జరిగిందని మధ్యాహ్న భోజన కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు తోపునూరు చక్రపాణి అన్నారు. ఆదివారం సీఐటీయూ కార్యాలయలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం కార్మికుల విజయోత్సవ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులు 54,201 మంది పని చేస్తున్నారని అన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత గత ఎనిమిది సంవత్సరాల నుండి ఒక సమస్య పరిష్కారం కాలేదని, సమస్యల కోసం నిరంతరం పోరాటం చేయడం మూలంగా ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం రూ.2 వేలు పెంచుతూ జీఓ ఇవ్వడం జరిగిందన్నారు. ఇదంతా మధ్యాహ్న భోజన కార్మికుల పోరాట ఘన విజయమని కొనియాడారు. వెంటనే జీఓను అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ప్రధానకార్యదర్శి బొమ్మెన సురేష్, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాధ, ఉపాధ్యక్షులు మానస, సతవ్వ, సాయవ్వ, సహాయ కార్యదర్శిలు, మనీషా, లక్ష్మీ, లత, జిల్లా కమిటీ సభ్యులు, లక్ష్మీ, రాణి, దేవకి పాల్గొన్నారు.



నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించండి

- సీఎం కేసీఆర్‌ను, స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి కలిసిన ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి



నవతెలంగాణ-భైంసా

ముధోల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధికి నిధులు కేటాయించాలని సీఎం కేసీఆర్‌ను, స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డితో పాటు పలువురు మంత్రులను అసెంబ్లీ సమావేశాల సందర్భంగా కలిసి ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి విన్నవించారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా నియోజకవర్గంలోని పలు సమస్యలను, చేపట్టాల్సిన అభివృద్ధి పనులను సీఎం కేసీఆర్, మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. ఇందులో ముఖ్యంగా ముధోల్ నియోజకవర్గ కేంద్రంలో మినీ స్టేడియం, పల్లె దావాఖానాతో పాటు వివిధ అభివృద్ధి పనులకు ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించాలని విన్నవించారు. భైంసా పట్టణంలో అర్బన్ పార్క్ ఏర్పాటు చేయాలని కోరారు. పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఇచ్చేందుకు, రోజు రోజుకు పెరుగుతున్న కాలుష్యాన్ని తట్టుకునేందుకు ప్రజలకు మెరుగైన జీవన విధానాన్ని అందించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే భైంసా పట్టణం నానాటికి వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో శివారు కాలనీల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాలని కోరారు. నియోజకవర్గంలో అవసరం ఉన్న చోట పల్లె దవాఖానాలు, ఫైర్ స్టేషన్లు, వెటర్నరీ ఆసుపత్రులు, గ్రామ పంచాయతీల భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని కోరారు. నియోజకవర్గంలో నూతనంగా మూడు సబ్ స్టేషన్‌లు మంజూరు అయ్యాయని మరొకటి అదనంగా మంజూరు చేయాలని కోరారు. అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి ప్రభుత్వం ఇదివరకే భారీగా నిధులు కేటాయించిందని అన్నారు. ఇంకా మిగిలి ఉన్న సీసీ రోడ్లు, డ్రైనేజీల పనులకు నిధులు కేటాయించాలని కోరారు. నియోజకవర్గంలో పలుచోట్ల షాదీఖానాల పనులు కొనసాగుతున్నాయని వాటికి నిధులు విడుదల చేయాలని కోరారు. ఎమ్మెల్యే విన్నపంపై సంబంధిత శాఖ మంత్రులు సానుకూలంగా స్పందించారు. ముధోల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని, అలాగే సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో ఇదివరకు తెలంగాణ ప్రభుత్వం ఆయా శాఖల ద్వారా చేపట్టిన పనులను సంబంధిత మంత్రులకు ఎమ్మెల్యే వివరించారు. కేసీఆర్ హయాంలోనే ముధోల్ నియోజక వర్గానికి ఎక్కువ మొత్తంలో నిధులు మంజూరయ్యాయని అన్నారు. అభివృద్ధి ఫలాలు ప్రతి గ్రామానికి, తండాకి చేరాయని తెలిపారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి నియోజకవర్గంలో ఎక్కువ మొత్తంలో దేవాలయాలకు నిధులు మంజూరు చేశారని అన్నారు. అలాగే నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న షాదీముబారక్ లబ్ధిదారులకు ప్రభుత్వం రూ. రెండు కోట్ల డెబ్బై లక్షలు నిధులు మంజూరు చేసిందని, త్వరలోనే సంబంధిత లబ్ధిదారులకు చెక్కులు అందిస్తామన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన ఎంపీపీ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

మండలంలోని పిప్పల్‌ధరి గ్రామంలో ఆదివారం ఎంపీపీ గంద్రత్ రమేష్ ఉపాధిహామీ నిధులతో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీ చట్టం కింద రూ.15 లక్షల నిధులతో సీసీ రోడ్డు చేపట్టడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జిల్లాలు, మండలాలు, గ్రామాలు, గిరిజన గూడాలు, తండలలో రోడ్లు మురికి కాలువలు నర్సరీలు, శ్మశాన వాటికలు పచ్చగా దర్శనమిస్తున్నాయని అన్నారు. 29 రాష్ట్రాల్లో లేని అభివృద్ధి తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని అన్నారు. రాబోయే ఎలక్షన్‌లో కూడా బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలిపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ టేకం పర్వత భాయి చెంద్రాజీ, ఏఎంసీ చైర్మెన్ కుంర విజయలక్ష్మి రాజు, వైస్ ఎంపీపీ కుమ్ర జంగు, బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి కనక రమణ, నాయకులు సుదర్శన్, హీరలాల్, గ్రామ పటేల్ పాల్గొన్నారు.



మాలీలకు ఎస్టీ హోదా తీర్మానం అభినందనీయం

- మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుకుమార్ పెట్కూలే



నవతెలంగాణ-అదిలాబాద్ అర్బన్

శాసనసభ, శాసనమండలిలో ప్రభుత్వం మాలీలకు ఎస్టీ హోదా తీర్మానం ప్రవేశపెట్టడం అభినందనీయమని అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుకుమార్ పెట్కూలే అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాల్లో వెనుకబడ్డ తమ కులస్తుల కోసం గత 22 సంవత్సరాలుగా చేసిన అనేక రకాల పోరాటాల ఫలితమే చట్టసభల్లో ప్రభుత్వం తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదం తెలుపడమని అన్నారు. ముందుగా తమ సంఘం విషయంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని కీర్తిస్తూ మిఠాయిలు తినిపించుకున్నారు. ఇన్నేండ్ల తమ నిరీక్షణ ఫలించడానికి కృషిచేసిన సీఎం కేసీఆర్, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. రాజకీయాలకతీతంగా కేంద్రప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించి మాలీలకు ఎస్టీ హోదా విషయంలో పార్లమెంట్‌లో తీర్మానం పెట్టి రాష్ట్రపతి ఆమోదముద్ర వేసేలా కృషి చేయాలని కోరారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం సైతం రాష్ట్రంలో అమలవుతున్న 10 శాతం గిరిజన రిజర్వేషన్లలో వెంటనే మాలీలకు చోటు కల్పిస్తూ జీఓను విడుదల చేయాలని అన్నారు. విద్య, ఉద్యోగ రిజర్వేషన్లలో మాలీ అభ్యర్థులు లబ్ధీ పొందేలా వెంటనే జీఓను విడుదల చేయాలని కోరారు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ చిత్తశుద్ధిని చాటుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాంబన్న షిండే, రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబేకర్ చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షులు వాడగురే విజయ్, ప్రధాన కార్యదర్శి వాడగురే ఉత్తం, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ధనంజయ ప్రధాన్, భాస్కర్ ప్రధాన్, అనిల్ కోత్రాంగే, శ్రీను పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-నార్నూర్

హైదరాబాద్‌లోని బంజారా హిల్స్‌లోని బంజారా భవన్‌లో ఆదివారం గిరిజన లంబాడీల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి ఉత్సవాల ప్రారంభోత్సవాలకు జిల్లా, మండలాల నుండి బంజారాలు భారీగా తరలి వెళ్లినట్లు లంబాడి ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి సుధాకర్ నాయక్ తెలిపారు. ముందుగా జయంతి సందర్భంగా ప్రేమ్‌సింగ్ మహారాజ్ చేతుల మీదుల జ్యోతి ప్రజ్వలన చేసి భోగ్ భండార్ పూజచేసి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బంజారా రాష్ట్ర నాయకులు రాజ్ కుమార్ జాదవ్ మాట్లాడుతూ ఈ నెల 15 శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సెలవు దినంగా ప్రకటించాలని అన్నారు. నార్నూర్ మండల కొత్తపల్లి దీక్ష భూమిని పర్యాటక కేంద్రంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. రాజ్యాంగం 5వ షెడ్యూల్ ఏరియాలోని జీఓ నెం 3 ద్వారా వంద శాతం రిజర్వేషన్‌లను అమలు చేయాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో 1/70, పిసా చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. ఆదివాసీలు, గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చేసి పట్టాలు ఇవ్వాలని అన్నారు. సేవాలాల్ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఒక్కో జిల్లాకు రూ.10లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల బంజారా నాయకులతో పాటు అదిలాబాద్ జిల్లా బంజార నాయకులు రాథోడ్ నరహరిదాస్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు జాదవ్ వసంత్ రావు. భారత్ చవాన్, ఆడే సునీల్, జాదవ్ మహేందర్, జాదవ్ గణపతి, జాదవ్ దయాకర్, బానోత్ రవీందర్, జాదవ్ వినోద్ కుమార్, జాదవ్ రవికిరణ్, చవాన్ ప్రేమ్ లాల్, రాథోడ్ శివాజీ, చవాన్ చందులాల్ పాల్గొన్నారు.



కబడ్డీ విజేతలకు నగదు బహుమతుల ప్రదానం



నవతెలంగాణ-తలమడుగు

మండల కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి ఆలయ జాతర, కళ్యాణ మహోత్సవాల సందర్భంగా నిర్వహించిన కబడ్డీ పోటీలు ఆదివారం ముగిశాయి. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథులు ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు, సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, పిడుగు సంజీవ్‌రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. ప్రథమ బహుమతి రూ.31,116 పల్సి(బి) తండ గెలుపొందగా, రెండో బహుమతి రూ.20,116 లాల్‌ఘడ్ గెలుపొందింది. మూడో బహుమతి రూ.10,116 మందగూడ గెలుపొందింది. గెలుపొందిన వారిని ముఖ్యఅతిథులు విజేతలను ప్రశంసించి, బహుమతులు ప్రదానం చేశారు.

మంత్రుల పర్యటనను విజయవంతం చేయండి



నవతెలంగాణ-కడెం

మంత్రులు కేటీఆర్, వేముల ప్రశాంత్‌రెడ్డి, ఇంద్రకరణ్‌రెడ్డి ఖానాపూర్ పట్టణానికి రానున్నారని, వారి పర్యటనను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జొన్నల చంద్రశేఖర్ గుప్తా అన్నారు. ఆదివారం మధ్యాహ్నం మండల కేంద్రంలోని హరిత రిసార్ట్‌లో బీఆర్ఎస్ పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 20వ తేదీన ఖానాపూర్ పట్టణానికి మంత్రులు కేటీఆర్ వేముల ప్రశాంత్ రెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి రానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలం నుండి కార్యకర్తలు భారీగా హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బహుజన రాజ్యాధికార యాత్రను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-ఉట్నూర్

నియోజకవర్గంలో 13 నుండి 16 వరకు జరగనున్న బహుజన రాజ్యాధికార యాత్రను విజయవంతం చేయాలని బీఎస్పీ నియోజకవర్గ నాయకుడు రాథోడ్ బన్సీలాల్ అన్నారు. ఆదివారం స్థానిక ప్రెస్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బహుజనుల బ్రతుకులు మారాలంటే బీఎస్పీని బలపరచాలని అన్నారు. అత్యధిక జనాభా కలిగిన బీసీలకు 70 సీట్లు ఇచ్చే ఏకైక పార్టీ బీఎస్పీ అని పేర్కొన్నారు. ఖానాపూర్ నియోజకవర్గంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా.అర్ఎస్ ప్రవీణ్ కుమార్ రానున్నట్లు తెలిపారు. ఇంద్రవెల్లి, ఉట్నూర్ మండలాల్లో విస్తృతంగా పర్యటిస్తారనీ తెలిపారు. ఈ బహుజన రాజ్యాధికార యాత్రకు ప్రజలు, ప్రజాస్వామిక వాదులు మద్దతు తెలిపి, విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీఎస్పీ నాయకులు మిర్జా ఆరిఫ్ బెగ్, శివాజీ, విజయ్, సృజన్, అరవింద్ ఉన్నారు.

ఉరేసుకొని మహిళ ఆత్మహత్య.. మనస్తాపంతో భర్త ఆత్మహత్యాయత్నం

నవతెలంగాణ-భైంసా

భార్యభర్తల మధ్య కలహాలు కుటుంబంలో విషాదాన్ని నింపిన సంఘటన భైంసా పట్టణంలోని నర్సింహానగర్ కాలనీలో ఆదివారం చోటు చేసుకుంది. సీఐ ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. భైంసా నర్సింహానగర్ కాలనీకి చెందిన ఈరే దీపాకు సాయితో గత సంవత్సరం వివాహం జరిగింది. గత కొన్ని రోజులుగా వీరిద్దరి మధ్య మనస్పర్థాలు రావడంతో తరుచూ గొడవలు జరుగుతున్నాయి. ఆదివారం భార్యభర్తలు మధ్య గొడవకు దిగారు. ఈ క్రమంలో దీప(21) ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న భర్త మనస్తాపానికి గురై కుభీర్ క్రాస్‌రోడ్డు వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ముట్టుకొని ఆత్మహత్య యత్నానికి పాల్పడగా తీవ్ర గాయలయ్యాయి. ఇది గమనించిన స్థానికులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం సాయి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలిపారు. దీపను మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

ఘనంగా ఊర పండుగ

నవతెలంగాణ-భైంసా

మండలంలోని ఇలేగాం గ్రామంలో బోనాల పండుగను గ్రామస్తులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఊరు ఊరంతా గ్రామదేవతల ఆలయాలకు చేరుకుని బోనాలు సమర్పించారు. డప్పు చప్పులతో బోనం కుండలతో వందలాది సంఖ్యలో గ్రామస్తులు ఆలయాలకు శోభాయాత్రగా వెళ్లారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అందరూ కలిసి పండుగను నిర్వహించుకున్నట్లు గ్రామ సర్పంచ్ గంగిశెట్టి ముత్యం తెలియజేశారు. గ్రామంలోని పోచమ్మ మహాలక్ష్మి మందిరం, ఊరడమ్మ ఆలయాలకు చేరుకొని భక్తులు మొక్కులు మొక్కుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలతో పాటు గ్రామస్తులంతా పాల్గొన్నారు.

గురువులు, పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-జన్నారం



మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు, గురువులు 30 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళనంలో కలిశారు. ఆ పాఠశాలలో 1992-93 సంవత్సరంలో చదువుకున్న పదవ తరగతి విద్యార్థులు, వారికి చదువు చెప్పిన ఉపాధ్యాయులు ఆదివారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో కలిశారు. ఈ సందర్భంగా గత జ్ఞాపకాలను వారు గుర్తు చేసుకున్నారు. చదువు చెప్పిన గురువులకు ఆ సంవత్సరం పదవ తరగతి చదివిన విద్యార్థులు శాలువాలతో పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో పోన్కల్ సర్పంచ్ జక్కు భూమేష్, శశి, గోపి, సత్యం, పాల్గొన్నారు.

బస్ డిపోకు నూతన భవనాన్ని నిర్మించాలి

- అసెంబ్లీలో ఎమ్మెల్యే ఆత్రం సక్కు

నవతెలంగాణ-ఆసిఫాబాద్



ఆసిఫాబాద్ బస్సు డిపో భవనం పురాతనంగా మారిందని దాని స్థానంలో నూతన భవనాన్ని నిర్మించాలని ఎమ్మెల్యే ఆత్రం సక్కు అసెంబ్లీలో సంబంధిత మంత్రిని బడ్జెట్ సెషన్‌లో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మొట్టమొదటి డిపో ఆసిఫాబాద్ అని అప్పుడు నిర్మించిన భవనం కావడంతో చాలా పురాతనంగా మారిందని దాని స్థానంలో నూతన భవనానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. దీనికి మంత్రి స్పందిస్తూ అవసరమైన నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.

అమరవాది చెరువులో ఓసి మట్టిని తొలగించాలి

నవతెలంగాణ-రామకృష్ణాపూర్




పట్టణంలోని స్థానిక అమరవాది చెరువులోని ఓసి మట్టిని తొలగించాలని పట్టణ మత్స్యకారులు సంఘం అధ్యక్షుడు నూనె శ్రీనివాస్, ఆ సంఘ సభ్యులు మందమర్రి ఏరియా జీఎం చింతల శ్రీనివాస్‌కు ఆదివారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూనె శ్రీనివాస్ తెలుపుతూ గత నాలుగు సంవత్సరాల నుంచి వర్షాకాలంలో వరదతో కొట్టుకచ్చిన ఓసి మట్టి చెరువులోకి చేరడం వలన చెరువులోతు తగ్గి మట్టితో నిండి పోవడంతో చేపలు చనిపోతున్నాయని, దానితో మత్స్యకారులం నష్ట పోతున్నామని తెలిపారు. పూడిక తీయక పోవడం వలన చెరువు అనుకోని ఉన్న పొలాల్లోకి మట్టి చేరుకుని రెండు పంటలు పండించు కొనే రైతులు కూడా నష్టపోతున్నారని తెలుపగా జీఎం సానుకూలంగా స్పందించి ఎప్రిల్ నెలలో పూడిక తీపిస్తామని హామీ ఇచ్చారు. వినతిపత్రం అందజేసినవారిలో జనరల్ సెక్రెటరీ రవీంద్రబాబు, వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్, కొట్టే సదానందం, కప్పల రమేష్, కుమారస్వామిలు ఉన్నారు.

గూడెం ఎత్తిపోతల డిజైన్ మార్చి

రైతులను మోసం చేశారు

- 24 గంటల వ్యవసాయ విద్యుత్ అంత బూటకం
- అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా
- మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్ సాగర్ రావు

నవతెలంగాణ-దండేపల్లి



గూడెం ఎత్తిపోతల పథకం డిజైన్ మార్చి రైతులను మోసం చేశారని, ఎత్తిపోతల పథకం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు లెక్కలేనన్నిసార్లు పైపులు పగిలాయని దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. ఆదివారం మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి రైతులు కర్రు కాల్చి వాత పెట్టే రోజు దగ్గర్లోనే ఉందని విమర్శించారు. తప్పుడు డిజైన్‌తో నాణ్యత లోపించి ఒత్తిడి తట్టుకోలేక పైపులు పగిలిపోతున్నాయని అన్నారు. ఎత్తిపోతల పథకం నుండి మూడు టీఎంసీల సాగు నీరు అందించాల్సి ఉండగా ఇప్పటివరకు రెండు టీఎంసీల నీరు నిరంతరంగా ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు. మెగా కంపెనీకి లాభం చేసేందుకే టెండర్‌లో ఉన్న ఎంఎస్ఎమ్‌ఈ పైపులకు బదులు కమిషన్‌కు కక్కుర్తి పడి నాసిరకం పైపులు వేశారని దీనిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సాగు ఖర్చు విపరీతంగా పెరిగిపోయిందని ప్రభుత్వం ఇచ్చే రూ.ఐదు వేలు రైతు బంధు సాహాయం ఎకరం పొలం దునడానికి కూడా సరిపోవని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు తమ వ్యాపారాలను చక్కబెట్టుకుంటున్నారు కానీ రైతులను పట్టించుకోవడంలేదని విమర్శించారు. ధాన్యం కొనుగోలు విషయంలో కూడా రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని అమ్మిన ధాన్యం డబ్బులు రావాలంటే రైతు అష్ట కష్టాలు పడాల్సిన వస్తుందని అన్నారు. పంట బీమా సౌకర్యం తీసేసి రైతుల ఆత్మస్థైర్యం దెబ్బతీశారని 30 శాతం కౌలు రైతులు ఉన్న రాష్ట్రంలో కౌలు రైతు వ్యవస్థను దెబ్బతీసేలా ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆయాంలో కౌలు రైతుకు కూడా రుణ సౌకర్యం కల్పించిందని గుర్తు చేశారు. కేంద్ర రాష్ట్రాల ప్రభుత్వాల తీరుతో రైతులు ప్రజలు నలిగిపోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. 24 గంటల నిరంతర వ్యవసాయ విద్యుత్ అంతా బూటకమని కటింగ్‌ల పేరుతో కేవలం ఎనిమిది గంటలకు మించి వ్యవసాయ విద్యుత్తు ఇవ్వడం లేదని ఆరోపించారు. నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గ అభివృద్ధికి చేసింది ఏంటో చూపించాలని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావును డిమాండ్ చేశారు. సమావేశంలో జడ్పీటీసీ గడ్డం నాగరాణి త్రిమూర్తి, సర్పంచులు బిల్లకూరి శంకరయ్య, భుక్యా చంద్రకళ, ఎంపీటీసీలు కొంగల నవీన్, కంది హేమలత సతీశ్, బొద్దు కమలాకర్, పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు అక్కల వెంకటేశ్వర్లు, కంది సతీష్, యూత్ అధ్యక్షుడు ఆకుల దుర్గాప్రసాద్, పార్టీ నాయకులు ఇప్ప సురేందర్, గాండ్ల సత్యనారాయణ, పోచం, శ్రీనివాస్, రవీందర్, మురళి, సాగర్ పాల్గొన్నారు.

మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-జన్నారం

ఖానాపూర్ పట్టణంలో మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుర్రం రాజారాంరెడ్డి, సులువ జనార్ధన్ సూచించారు. మంత్రులు కల్వకుంట్ల తారక రామారావు, వేముల ప్రశాంత్ రెడ్డి, ఐకే రెడ్డి, పర్యటన నేపథ్యంలో ఎమ్మెల్యే అజ్మీరా రేఖా శ్యామ్ నాయక్ ఆదేశాల మేరకు ఆదివారం మండల కేంద్రంలోని మార్కెట్ ఆ పార్టీ మండల కమిటీ విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 20న ముగ్గురు మంత్రులు ఖానాపూర్‌కు వస్తున్నారని వారు తెలిపారు. ఖానాపూర్, కడెం మండల కేంద్రంలో ప్రభుత్వం నిర్మించిన, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభిస్తారు. అనంతరం భారీ బహిరంగ సభ ఉంటుందన్నారు. టీఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఆ సభను విజయవంతం చేయాలని కోరుతున్నామన్నారు.

పత్తి కాలిన రైతుకు ఆర్థిక సాయం



నవతెలంగాణ-కాగజ్‌నగర్‌రూరల్

మండలంలోని రాస్పెల్లి గ్రామానికి చెందిన పెర్క సంతోష్ తన ఇంట్లో పత్తిని నిల్వ ఉంచగా ఇటీవల ప్రమాదవశాత్తు దగ్ధమైంది. విషయం తెలుసుకున్న కాపుసంఘం నాయకులు ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ప్రమాదంలో కొట్టంలో నిల్వ ఉంచిన వంద క్వింటాళ్ల పత్తి, 20 క్వింటాళ్ల వరిధాన్యం ప్రమాదవశాత్తూ దగ్ధమయ్యాయని బాధితుడు తెలిపారు. బాధితుడికి జిల్లా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సేకరించిన రూ. 24,500 బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మిట్ట వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్మాజీ సంతోష్, గౌరవ అధ్యక్షుడు గజ్జి రామయ్య, తాలూకా అధ్యక్షుడు కాలికోట రమణయ్య, జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు గడ్డల సురేష్, జిల్లా ఉపాధ్యక్షుడు బొమెల్లా కిషన్, జిల్లా సలహదారు తాటి రాంచేందర్, సుంకరి తిరుపతి, పిరిసింగుల కోటేష్, వార్ల మహేష్, పోతుగంటి పెంటయ్య పాల్గొన్నారు.

నియంత్రిత సంస్థల ద్వారా మాత్రమే రుణం పొందండి

- మంచిర్యాల కలెక్టర్ బాదావత్ సంతోష్

నవతెలంగాణ-మంచిర్యాల



ప్రజలు నియంత్రిత సంస్థల ద్వారా అవసరమున్నంత రుణం మాత్రమే తీసుకోవాలని మంచిర్యాల కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు ఈ నెల 13 నుండి 17 వరకు నిర్వహించనున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు-2023 సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తా నుంచి బెల్లంపల్లి చౌరస్తా వరకు నిర్వహించిన బ్యాంక్ ఉద్యోగుల 2కే రన్ కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి.మధుసూదన్ నాయక్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి దాసరితో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, పొదుపుపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఏవైనా కొనుగోలు చేసే ముందు ప్రణాళిక తయారు చేసుకొని అవసరం మేరకు తెలివిగా ఖర్చు చేయాలని, పొదుపు చేసే అలవాటు ఆర్థిక ఇబ్బందుల నుంచి కాపాడుతుందని, సంపాదనలో కొంత భాగాన్ని భవిష్యత్ అవసరాలకు కేటాయించాలని తెలిపారు. ప్రస్తుతం అధికమవుతున్న సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, ఆన్‌లైన్‌లో రుణాలు అందించే మొబైల్ ఆప్‌ల నుంచి అప్రమత్తంగా ఉండాలని, బ్యాంక్ సంబంధిత సమాచారం కోసం వినియోగించే నంబర్‌ను బ్యాంక్ అధికారిక వెబ్సైట్ నుంచి పొందాలని, ఓటీపీ, సీవీవీ, పాస్వర్డ్, పిన్, బ్యాంక్ ఖాతా, ఇతర వ్యక్తిగత వివరాలను ఎవరితోనూ పంచుకోకూడదని, డిజిటల్ సేవలు సౌకర్యవంతంగా, సురక్షితంగా ఉన్నా కూడా వాటి వినియోగంలో మోసాలకు గురి కాకుండా డబ్బు నష్టపోకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఆ దిశగా అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పరిధిలోని నియంత్రిత రుణ సంస్థల నుండి మాత్రమే రుణాలు తీసుకోవాలని, రుణం పొందే ముందు నియమ, నిబంధనలను జాగ్రత్తగా చదవాలని, చెల్లించవలసిన వడ్డీ, ఇతర వివరాలను తెలుసుకోవాలని, మొబైల్లో వ్యక్తిగత సమాచారాన్ని ఎవరైనా వాడేందుకు అనుమతించే ముందు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అనంతరం పారిశుధ్య పనులు నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులతో మాట్లాడుతూ కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని, ప్రతి రోజు సమయపాలన ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని వార్డులలో ఎక్కడా చెత్త లేకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని సూచించారు. మురుగు కాలువ పూడికతీత పనులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ మహిపాల్‌రెడ్డి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ సాజిబ్‌కుమార్ సాహు పాల్గొన్నారు.

బెల్లంపల్లిలో బాడీ బిల్డింగ్ పోటీలు



నవతెలంగాణ-తాండూర్

బెల్లంపల్లి స్కై జిమ్ ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీన బెల్లంపల్లి ఎఎంసీ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న తెలంగాణ బాడీ బిల్డింగ్ పోటీలకు (మిస్టర్ ఐరన్ మ్యాన్-2023) సంబంధించిన వాల్ పోస్టర్‌లను ఆదివారం సీఐ జగదీశ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి మిస్టర్ ఐరన్ మ్యాన్ టైటిల్‌తో పాటు మిస్టర్ ఆదిలాబాద్ జిల్లా టైటిల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మిస్టర్ ఐరన్ మ్యాన్‌కు 50 వేలు, మిస్టర్ ఆదిలాబాదుకు రూ.15 వేలు అందజేయడంతో పాటు మొదటి గోల్డుకు రూ.5 వేలు, రెండవ సిల్వర్‌కు రూ.4 వేలు, మూడవ బ్రాంజ్‌కు రూ.3 వేలు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ కార్యదర్శి గడప రాకేష్, బెల్లంపల్లి కార్యదర్శి పన్నాల సదానందం, బెల్లంపల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ రేవెళ్లి విజయ్ కుమార్, స్కై జిమ్ నిర్వాహకులు సిర్ర బాలకృష్ణ, జంబోజు చంద్ర శేఖర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే అభివద్ధి

నవతెలంగాణ-జన్నారం



దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో వస్తేనే అభివద్ధి జరుగుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోర్లకుంట ప్రభుదాస్, ప్రధాన కార్యదర్శి ఫసియుల్లా అన్నారు. ఆదివారం మండలంలోని పోన్కల్ గ్రామపంచాయతీలో ' హత్ సే హత్ జూడో' యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. బీజేపీ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలిపారు. పెట్రోల్, గ్యాస్, డీజిల్ ధరలు పెంచి పేద మధ్యతరగతి సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ఇచ్చిన హామీలను మరచి రాచరిక పాలన సాగిస్తున్నారన్నారు. కేంద్రంలో బీజేపీని, రాష్ట్రంలో బీఆర్ఎస్‌ను ఓడించి కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు ముజఫర్ అలీ ఖాన్, పట్టణ అధ్యక్షుడు దుమాల రమేష్, వార్డ్ మెంబర్ గంగన్న యాదవ్, మండల మైనార్టీ అధ్యక్షుడు వాసిం పటేల్, బీసీ సెల్ అధ్యక్షుడు బీనవేణి రాజన్న యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మామిడిపెల్లి ఇందయ్యా, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బొంతల లక్ష్మణ్, యువజన కాంగ్రెస్ నాయకులు మంద రాజేష్, రోహిదాస్ పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

నవతెలంగాణ-కౌటాల



ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆదివారం మండల కేంద్రంలోని నజరత్ మిషన్ ఆస్పత్రిలో వ్యవస్థాపకుడు బ్రదర్ ప్రకాష్ ఆధ్వర్యంలో ర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి భారీ స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కౌటాల, చింతలమానేపల్లి ఎంపీపీలు బసర్కర్ విశ్వనాథ్, డుబ్బుల నానయ్యలు మాట్లాడుతూ మారుమూల ప్రాంత ప్రజానికానికి కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించడం అభినందనీయమని వారన్నారు. బ్రదర్ ప్రకాష్ ఈ ప్రాంత పేదల కోసం అతి తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవలు అందించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. మెరుగైన వైద్యం అందక చాలామంది అనారోగ్యంతో వైద్యం కోసం పట్టణాలకు వెళ్లి ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అనంతరం ఆస్పత్రి ఇన్‌ఛార్జి తాండ్ర స్టీవెన్సన్ మాట్లాడుతూ గత 20 ఏండ్ల కింద వైద్యం అందక మహిల మృతి చెందిన వార్త తెలిసి బ్రదర్ ప్రకాష్ ఈ మారు మూల ప్రాంతానికి వైద్య సేవలు అందించాలని నిర్ణయం తీసుకున్నారన్నారు. పేదలందరికీ తక్కువ ఖర్చుతో వైద్యం అందించాలని ఈ ఆస్పత్రిని నిర్మించినట్లు తెలిపారు. సుమారుగా 1700 మందికి పైగా వైద్య పరీక్షలు చేసుకున్నట్లు వారు తెలిపారు. శిబిరంలో సర్పంచ్ వోజ్జలమౌనిష్, ఉపసర్పంచ్ పసునూరి తిరుపతి, ఎంపీటీసీ బొమ్మకంటి మనీష్, బీఆర్ఎస్ యువజన సంఘం మండల అధ్యక్షుడు తాళ్లపల్లి రవీందర్‌గౌడ్, నాయకులు సంతోష్, డబ్బా బాపు మధుకర్, వైద్యాధికారులు సుమిత్‌కుమార్, ప్రవీణ్‌సింగ్‌నాయక్, రమాదేవి, గోపికుమార్, గంగారాం, రమ్య, శ్రీనివాస్, నాగరాజు, మహాలక్ష్మి ఆర్నీ(నాగాలాండ్) లిఖిత, కృష్ణ పాల్గొన్నారు.

హమారా ప్రసాద్‌పై కేసు నమోదు చేయాలి

నవతెలంగాణ-పెంచికల్‌పేట్

హమారా ప్రసాద్‌పై దేశ ద్రోహం, ఎస్సీ, ఎస్టీ, అట్రసిటీ కేసు పెట్టాలని వివిధ దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హమారా ప్రసాద్ దురహంకారంతో అంబేద్కర్ ఉన్నప్పుడు నేను బతికుంటే గాంధీని గాడ్సే చంపినట్టు నేను కూడా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ని చంపేసేవాణ్ణి అంటూ చేసిన అనుచిత వాక్యాలను ఖండించారు. అంబేద్కర్‌ను అవమాన పర్చినట్లయితే సహించేదిలేదని హెచ్చరించారు. అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో బౌద్ధ సమాజ్ సంఘం అధ్యక్షులు సిరిపురం భీమయ్య మాజీ ఎంపీటీసీ దూగుంట రాజన్న, ఎంపీటీసీ, దుర్గం బాపు భక్తు రామచందర్ మాజీ జడ్పీటీసీ డాక్టర్ డోంగ్రే లహన్ రాజ్, సిరిపురం సదాశివ్, సిరిపురం రాజేష్, ఓంగ్రే ప్రేమానందం, రామిల్ల దేవాజి, పగిడ బాబూలాల్, పాగిడే కిరణ్, సంపుటం గోపాల్, సిరిపురం శేఖర్, దుర్గం నాగభూషణ్, పెరుగు రావుజి, గోలేటి రోమాజీ, గోలేటి రవికుమార్, శివ, అఖిల్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఏప్రిల్‌లో రెండో విడత గొర్రెల పంపిణీ

నవతెలంగాణ-భీమారం



యాదవుల ఆర్థికాభివృద్ధిని పెంపొందించే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ రెండో విడత వచ్చే ఏప్రిల్ నెలలో ప్రారంభం అవుతోందని రాష్ట్ర గొర్రె మేకల వృత్తిదారుల సంఘం అధ్యక్షుడు కొమ్ము అశోక్ యాదవ్ తెలిపారు. ఆదివారం మండలంలోని ఖాజీపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రెండోవిడత గొర్రెల పంపిణీకి సుముఖత చూపడంతో పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఈ ప్రకటన చేశారని తెలిపారు. ఈ మేరకు షీప్ అండ్ గోట్ డెవలాప్మెంట్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్ యాదవ్ ఆదేశాలతో రెండో విడత లబ్ధిదారులను సమాయత్తం చేస్తున్నట్లు తెలిపారు. వచ్చే మార్చి చివరి వారంలో గానీ ఏప్రిల్ మొదటి వారంలో గానీ చెన్నూర్ క్యాంప్ కార్యాలయంలో రెండో విడత గొర్రెల పంపిణీ ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఇందుకు గాను ఏవరైనా రెండో విడద లబ్ధిదారులకు ఎంపికై డీడీలు చెల్లించని వారు ఉంటే వెంటనే డీడీలు చెల్లించాలని సూచించారు. అదేవిధంగా రెండో విడత పంపిణీ పూర్తి కాగానే రాష్ట్ర వ్యాప్తంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతీ గొల్లకుర్మ సభ్యుడికి పథకం వర్తింపచేసి వారికి కూడా యూనిట్లను పంపిణీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధమైనట్లు తెలిపారు. కార్యక్రమంలో దాడి రాజబాబు, ముదిగిరి బీరేష్, చేలుకల నరేష్, రఘు, దేవ మల్లేష్, మహంకాళి రాకేష్, రాసా రవితేజ, దాడి అర్జున్న, అభి, కొమ్ము తిరుపతి, భరత్, ముదిగిరి అశోక్, జగటి సమ్మయ్య, తిరుపతి, బొట్కా మహేష్ పాల్గొన్నారు.

హమారా ప్రసాద్‌ను కఠినంగా శిక్షించాలి

- బుద్ధ సమాజ్ మండల అధ్యక్షుడు కుమ్మరి పోషయ్య

నవతెలంగాణ-బెజ్జూర్

నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను అనుచిత వాఖ్యలు చేసిన హమారా ప్రసాద్‌ను కఠినంగా శిక్షించాలని బుద్ధ సమాజ్ మండల అధ్యక్షుడు కుమ్మరి పోషయ్య, గౌరవ అధ్యక్షుడు తాళ్లరామయ్య డిమాండ్ చేశారు. ఆదివారం బెజ్జూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హమారా ప్రసాద్ అనే వ్యక్తి అంబేద్కర్ జీవించి ఉన్న కాలంలో తాను జీవించి ఉండి ఉంటే గాంధీని గాడ్సే చంపిన విధంగా అంబేద్కర్ ను తాను చంపి ఉండేవాడని మాట్లాడి, అట్టి వాఖ్యలను సోషల్ మీడియాలో పెట్టి అంబేద్కర్ అభిమానులను కించపరిచే విధంగా చేసిన దానిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాక్షుడు జాడి లక్ష్మణ్, తాలూకా ఉపాధ్యాక్షుడు దుర్గం దేవాజి, సంయుక్త కార్యదర్శులు దుర్గం దుర్గయ్య, దుష్ట ఎల్లయ్య ప్రచార కార్యదర్శి జుండు ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.